స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 110 | సోమవారం, 7 సెప్టెంబర్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 110 | MONDAY, SEPTEMBER 7, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

• అసభ్య వ్యాఖ్యలు చేసిన పోలీసుపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేయాలి • తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

2



## కొడంగల్‌పై కవిత ఫోకస్

• ఈ నెల 23న కోస్గిలో పాంచజన్య సంకల్ప సభ • సభ పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (వార్తా వేదిక సూర్య):

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత దృష్టి సారించారు. ఈ నెల 23న కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో పాంచజన్య సంకల్ప సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో మిగతా 2లో..

## ఉద్యోగుల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం

• ఈహెచ్ఎస్ అమలులో రాజీ లేదు • హెల్త్ కార్డుల జారీ వేగవంతం చేయాలి • డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 6 (వార్తా వేదిక సూర్య):



ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ఆధారపడిన వారి ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించిన ఈహెచ్ఎస్ పథకం అమలులో ఎలాంటి రాజీ ఉండదని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఆదివారం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ఉద్యోగులు ఎదురు చూస్తున్న ఆరోగ్య సమస్యను మానవీయ కోణంలో పరిష్కరించాలనే ఉద్దేశంతోనే హెల్త్ కార్డు పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులంతా తమవారేనని, వారు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని భట్టి పేర్కొన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ఆధారపడిన వారు అనారోగ్యానికి గురైనప్పుడు ఆర్థిక, మానసిక ఇబ్బందులకు గురికాకుండా చూడాలనే ఉన్నతమైన ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఈ పథకాన్ని సీరియస్‌గా అమలు చేస్తోందని తెలిపారు.354 ప్రైవేట్ ఆసుపత్రుల్లో సేవలు ఈహెచ్ఎస్ పథకంలో ఇప్పటికే 354 ప్రైవేట్ ఆసుపత్రులు భాగస్వాములుగా ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మరికొన్ని ఆసుపత్రులను కూడా డీమ్డ్ ఎంప్యానెల్డ్ విధానంలో చేర్చినట్లు చెప్పారు. ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించి పథకం సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులకు హెల్త్ కార్డుల జారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన ఈ పథకాన్ని ఎవరూ నిర్లక్ష్యంగా తీసుకోవద్దని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించిన అంశంపై ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఉద్యోగ సంఘాల సూచనలకు ప్రాధాన్యం ఈహెచ్ఎస్ పథకం రూపకల్పన, విధివిధానాల విషయంలో ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి వారి సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగుల కోసం మానవీయ కోణంలో ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గత మిగతా 2లో..



## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

• వెయ్యి రోజులుగా అసెంబ్లీకి హాజరు కాకుండా, ప్రతిపక్ష పాత్ర పోషించని మాజీ సీఎం • మంత్రి పొన్నం ప్రభాకర్ • ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో కాంగ్రెస్ మహా ధర్నా

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (వార్తా వేదిక సూర్య):

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో ఆదివారం మహా ధర్నా ప్రారంభమైంది. వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా జీతం తీసుకుంటూ అసెంబ్లీకి హాజరు కాకుండా, ప్రతిపక్ష పాత్ర పోషించకుండా, తన నియోజకవర్గంలో పర్యటించకుండా వ్యవహరిస్తున్న కేసీఆర్ పదవిలో కొనసాగడం సరికాదని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. మహా ధర్నాలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించేందుకు హైదరాబాద్, మిగతా 2లో..

## 'సర్' పేరుతో బీజేపీ ఓట్లను తొలగిస్తే సహించేది లేదు

• కాంగ్రెస్ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తోంది • బీజేపీ అధికారంలోకి వస్తే విద్యా బడ్జెట్ పెంపు • రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (వార్తా వేదిక సూర్య):

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పేరుతో బీజేపీకి అనుకూలంగా ఉన్న ఓటర్ల పేర్లను తొలగిస్తే సహించేది లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను అడ్డుపెట్టుకుని అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ బీజేపీ మద్దతుదారుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులపై ఆధారాలతో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు మిగతా 2లో..



## దుబాయ్ బతుకమ్మ వేడుకలకు కేటీఆర్‌కు ఆహ్వానం

• అక్టోబర్ 11న గల్ఫ్ తెలంగాణ ఫోరం, ఎమిరేట్స్ తెలంగాణ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను దుబాయ్‌లో ఘనంగా నిర్వహించేందుకు గల్ఫ్ తెలంగాణ ఫోరం, ఎమిరేట్స్ తెలంగాణ సాంస్కృతిక సంఘం ఏర్పాట్లు చేస్తున్నాయి. అక్టోబర్ 11న దుబాయ్‌లో నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రవాస తెలంగాణ ప్రజలతో కలిసి సంబరాల్లో పాల్గొనాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల మిగతా 2లో..





2 లో..

## బాసర అభివృద్ధికి రూ.346 కోట్లతో పనులు

• గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఘాట్ల ఆధునీకరణకు శ్రీకారం • గోదారమ్మకు జలహారతి ఇచ్చిన మంత్రి జూపల్లి

## అధిష్టానం నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలి

• పార్టీ గీత దాటితే ఎవరికైనా చర్యలు తప్పవు
• కాంగ్రెస్ బలహీనమైన పార్టీ కాదు: మంత్రి సీతక్క
• కొండా సురేఖపై అధిష్టానం నిర్ణయాన్ని సమర్థించిన మంత్రి

హైదరాబాద్ సెప్టెంబర్ 6 (వార్త వేదిక సూర్య):



పార్టీలో ఎవరైనా సరే పార్టీ నిర్ణయానికి, అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పనిచేయాల్సిందేనని రాష్ట్ర మంత్రి సీతక్క స్పష్టం చేశారు. పార్టీ గీత దాటి వ్యవహరించకూడదని, క్రమశిక్షణ అందరికీ సమానమేనని అన్నారు. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంపై కొల్లాపూర్‌లో మీడియా అడిగిన ప్రశ్నలకు ఆమె స్పందించారు. పార్టీలో ఎవరికైనా సమస్యలు, అభిప్రాయ భేదాలు, బాధలు ఉంటే వాటిని అంతర్గతంగా చర్చించుకోవాలని సీతక్క సూచించారు. పార్టీ పెద్దలతో మాట్లాడుకోవడం ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, తద్వారా పార్టీ గౌరవం పెరగడంతో పాటు పార్టీ మరింత బలోపేతమవుతుందని చెప్పారు. వ్యక్తులకు భయపడే స్థాయిలో కాంగ్రెస్ లేదు"రేపు నేను పార్టీ గీత దాటినా, మరెవరు గీత దాటినా అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి మిగతా 2లో..



2 లో..

## ఫోటోనిక్స్ రంగంలో తెలంగాణను కీలక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

• 'తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్'కు వ్యూహాత్మక ప్రణాళికపై మంత్రి శ్రీధర్‌బాబు, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ చర్చ

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 110
సోమవారం
7 సెప్టెంబర్, 2026

## అధిష్టానం నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండాల్సిందే. వ్యక్తులకు భయపడే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ లేదు. కాంగ్రెస్ అంత బలహీనమైన పార్టీ కాదు. పార్టీలో క్రమశిక్షణ తప్పనిసరి" అని సీతక్క స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నేరుగా విమర్శలు చేయడాన్ని అధిష్టానం సీరియస్‌గా తీసుకుందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రిపై బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం సరైనది కాదనే అభిప్రాయంతోనే అధిష్టానం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.కేటీఆర్‌కు సీతక్క ప్రశ్న తమ ప్రభుత్వంలో చోటుచేసుకున్న పరిణామాలపై ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని సీతక్క అన్నారు. అయితే గతంలో వారి పార్టీల్లో జరిగిన పరిణామాలను కూడా గుర్తు చేసుకోవాలని సూచించారు. "సొంత చెల్లెలు కవితను పార్టీ నుంచి ఎందుకు బయటికి పంపించారో కేటీఆర్ సమాధానం చెప్పాలి. గతంలో డిప్యూటీ సీఎం రాజయ్యను ఎందుకు బర్తరఫ్ చేశారో కనీసం ఎవరికీ తెలియదు" అని అన్నారు. పార్టీలో ఎవరైనా క్రమశిక్షణా రేఖను దాటితే అందరికీ ఒకే నిబంధనలు వర్తిస్తాయని మంత్రి స్పష్టం చేశారు. తాను లేదా మరెవరైనా పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే అధిష్టానం నిర్ణయానికి సిద్ధంగా ఉండాల్సిందేనని అన్నారు.సురేఖ పార్టీలోనే ఉన్నారు. అధిష్టానం నిర్ణయానికి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలంతా కట్టుబడి సమష్టిగా పనిచేస్తేనే పార్టీ మరింత బలోపేతమవుతుందని సీతక్క పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా పాలన అందించేందుకు పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కొండా సురేఖ ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని, అందరూ సంయమనం పాటిస్తూ పార్టీ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తారని మంత్రి సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య):

తనపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా వ్యాఖ్యలు చేసిన పోలీసు అధికారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేయాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డీజీపీని డిమాండ్ చేశారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు, ట్రోలింగ్ జరుగుతున్నా పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆమె ఆరోపించారు. తనను దూషించిన పోలీసును సస్పెండ్ చేయడంతోనే చర్యలు పూర్తయినట్లు భావించడం సరికాదని అన్నారు. మహిళలను అసభ్యంగా మాట్లాడితే చర్యలు తీసుకునేందుకు చట్టాలు ఉన్నప్పటికీ సోషల్ మీడియా, ఇన్‌స్టాగ్రామ్‌లో ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చర్యలు లేకపోవడం బాధాకరమని కవిత అన్నారు. ప్రజాప్రతినిధులు రూపొందించిన చట్టాలను ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అమలు చేయాల్సిన బాధ్యత ఉందని, శాంతిభద్రతలను కాపాడాల్సింది పోలీసులేనన్నారు. తాను ఎంపీగా, ఎమ్మెల్సీగా పనిచేసి రెండు దశాబ్దాలుగా ప్రజాజీవితంలో ఉన్నానని, ప్రస్తుతం సొంతంగా పార్టీని ఏర్పాటు చేసుకున్నానని కవిత తెలిపారు. తనలాంటి మహిళపైనే అత్యంత అసభ్యంగా వ్యాఖ్యలు చేస్తున్నా పోలీసులు పట్టించుకోకపోతే సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలిఅధికారం కోసం ఉద్యమకారులను ఉపయోగించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేశారని కవిత ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని విమర్శించారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోదండరాం సారథ్యంలో ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చారని, ఇప్పుడు ఆయన ప్రభుత్వంలో భాగంగా ఉన్నందున ఆ హామీల అమలుకు చొరవ చూపాలని సూచించారు. ఉద్యమకారుల పూర్తి సమాచారం ప్రభుత్వం వద్ద ఉన్నందున కనీసం కొంతమందికైనా గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రక్రియ ప్రారంభించాలని, వారికి బీమా సౌకర్యంతో పాటు పెన్షన్ కల్పించాలని కోరారు. ఇప్పటికే అనేక ఉద్యమాలు చేసి ఉద్యమకారులు అలసిపోయారని, ప్రభుత్వం స్పందించకపోతే ఆమరణ దీక్షకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని కవిత అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారుల సమస్యలపై చర్చించి, నిర్ణీత కాలవ్యవధితో కూడిన స్పష్టమైన హామీని ముఖ్యమంత్రి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్రంతో మాట్లాడాలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై కవిత విమర్శలు చేశారు. కేంద్రంతో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడటం లేదని, అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడం లేదని ఆరోపించారు. బీసీల కోసం వంద రోజుల కార్యాచరణ అంటూ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే కులగణనలో ప్రత్యేకంగా కులానికి సంబంధించిన కాలమ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రక్షణ సేన తరఫున డిమాండ్ చేస్తున్నామని కవిత తెలిపారు. ఫీజు నియంత్రణతో పాటు ఉద్యమకారుల సమస్యలకు సంబంధించిన అంశాలపై అసెంబ్లీలో చట్టాలు చేయాలని కోరారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసిన వారిపై కోర్టులు ఇచ్చిన తీర్పులను డీజీపీకి పంపించి, వాటిని పరిశీలించాలని కోరుతానని కవిత అన్నారు. తనపై అసభ్య వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే ఈ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావిస్తానన్నారు.

# కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



రంగారెడ్డి జిల్లాల డీసీసీ అధ్యక్షులు, ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ఎలాంటి అవరోధాలు లేకుండా కొనసాగిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు.ఇప్పటికే 72 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని మంత్రి అన్నారు. గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ప్రభుత్వం ఇంకా చేయాల్సిన అంశాలపై బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకుడిగా అనుభవంతో సూచనలు చేయాల్సిన మాజీ సీఎం.. అసెంబ్లీకి హాజరు కాకుండా, ప్రతిపక్ష పాత్ర పోషించకుండా ఉండటం సమంజసం కాదని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగి ఏడాదిపాటు విధులకు హాజరు కాకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తారని, అలాంటిది వెయ్యి రోజుల పాలనలో ఒక్కసారి కూడా అసెంబ్లీకి హాజరు కాని మాజీ సీఎం ఎమ్మెల్యేగా ఎలా కొనసాగుతారని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను అవమానించిన బీజేపీ రాష్ట్రానికి ఏం చేసిందో చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.

## కొడంగల్‌పై కవిత ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

సభకు సంబంధించిన పోస్టర్‌ను కవిత ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి కనీసం సగం హామీలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. బూటకపు హామీలు, బోగస్ మాటల కాంగ్రెస్ ప్రభుత్వంపై కొడంగల్ కేంద్రంగా పాంచజన్య శంఖారావం పూరిస్తున్నామని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీని గెలిపిస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడంతో పాటు పాంచజన్య సంకల్పంలో పేర్కొన్న ప్రతి హామీని వంద శాతం అమలు చేస్తామని కవిత హామీ ఇచ్చారు. యువత, మహిళలు, సబ్బండ వర్గాల అభివృద్ధి, సాధికారతతో కూడిన బహుజన తెలంగాణ సాధించడ మే తమ లక్ష్యమని తెలిపారు.బీజేపీ కొడంగల్ ఇన్‌చార్జి తెలంగాణ రక్షణ సేనలో చేరికబీజేపీ కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రభాకర్ కులకర్ణి తెలం గాణ రక్షణ సేనలో చేరారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయం లో కవిత ఆయనతో పాటు ఆయన అనుచరులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కవిత నాయకత్వంలో బహుజన తెలంగాణ సాధన కోసం పనిచేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రక్షణ సేనలో చేరినట్లు ప్రభాకర్ కులకర్ణి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అర్చనా సేనాపతి, గవిన్నోళ్ల శ్రీనివాస్, సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# 'సర్' పేరుతో బీజేపీ ఓట్లను తొలగిస్తే సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

చేసి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీఆర్‌ఎస్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన ఓబీసీ, మున్నూరు కాపు సంఘాల యువ నాయకులు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరారు. వారికి రాంచందర్‌రావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఆకర్షితులై యువత పెద్దఎత్తున బీజేపీ వైపు వస్తున్నారని అన్నారు.లక్షలాది ఓట్లపై కుట్రప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ద్వారా ముఖ్యంగా సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో బీజేపీకి మద్దతుగా ఉన్న లక్షలాది ఓట్లను లక్ష్యంగా చేసుకున్నారనే అనుమానాలను రాంచందర్‌రావు వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి తెలంగాణలో స్థిరపడిన బీజేపీ మద్దతుదారుల ఓట్లను కూడా ఉద్దేశపూర్వకంగా తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిర్వహిస్తున్న అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని ఆయన కోరారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. విద్యా వ్యవస్థ కుదేలుకాంగ్రెస్ పాలనలో రాష్ట్ర విద్యా వ్యవస్థ పూర్తిగా కుదేలైందని రాంచందర్‌రావు విమర్శించారు. దేశవ్యాప్తంగా విద్యారంగానికి సగటున 14.5 శాతం బడ్జెట్ కేటాయిస్తుండగా తెలంగాణలో కేవలం 9 శాతం మాత్రమే కేటాయిస్తున్నారని అన్నారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి వద్దే ఉన్నందున విద్యారంగం దుస్థితికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు, పదోన్నతులు అందడం లేదని, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు పెన్షన్ల సమస్యలు ఉన్నాయని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాక ప్రైవేట్ కళాశాలల్లో అధ్యాపకులకు సగం జీతాలు ఇచ్చే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ల నియామకాలు, పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.బీజేపీ వస్తే విద్యకు పెద్దపీటపాలిటెక్నిక్ విద్యార్థులకు బీజేపీ అండగా ఉంటుందని రాంచందర్‌రావు అన్నారు. సమీకరణ పేరుతో సాంకేతిక విద్యను దెబ్బతీయవద్దని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల కోర్సులు, ధ్రువపత్రాలకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తే విద్యా బడ్జెట్‌ను గణనీయంగా పెంచుతామని, విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల్లోని ఖాళీలన్నింటినీ పారదర్శకంగా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ విద్యారంగాన్ని సమగ్రంగా బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు వచ్చాయి, ఎంతమందికి ఉద్యోగాలు లభించాయో వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, ఉపాధ్యాయులు, విద్యుత్ కార్మికులు ఆందోళనలకు దిగే పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.

# దుబాయ్ బతుకమ్మ వేడుకలకు కేటీఆర్‌కు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

తారక రామారావు (కేటీఆర్)ను నిర్వాహకులు ఆహ్వానించారు. గల్ఫ్ తెలంగాణ ఫోరం వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు ఆకుల సురేందర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం కేటీఆర్‌ను కలిసి వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసింది. తెలంగాణ ఆడపడుచులు, ప్రవాస తెలంగాణ కుటుంబాలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనాలని వారు కేటీఆర్‌ను కోరారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని గల్ఫ్ దేశాల్లోనూ కొనసాగించడంతో పాటు, ప్రవాస తెలంగాణ సమాజంలో సంస్కృతి, సంప్రదాయాలపై అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలు, యువత, చిన్నారులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ 11న సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు గల్ఫ్ తెలంగాణ ఫోరం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు. అనంతరం రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు ఎమిరేట్స్ తెలంగాణ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో మరో వేడుక జరగనుంది. రెండు కార్యక్రమాల్లోనూ కేటీఆర్ పాల్గొంటారని మహేష్ బిగాల తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ బిగాల ఆధ్వర్యంలో దుబాయ్‌లో నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలకు సంబంధించిన ప్రత్యేక ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. బతుకమ్మ పండుగ తెలంగాణలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారని, గల్ఫ్ దేశాల్లోనూ ఈ పండుగకు విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. ప్రవాస తెలంగాణ ప్రజలు తమ స్వస్థలాలతో ఉన్న సాంస్కృతిక అనుబంధాన్ని కొనసాగించేందుకు బతుకమ్మ వేడుకలు వేదికగా నిలుస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. తెలంగాణ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, జానపద కళలు, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసేలా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. కేటీఆర్ వేడుకలకు హాజరై ప్రవాస తెలంగాణ ప్రజలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటే మరింత ఉత్సాహం, ప్రోత్సాహం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. గల్ఫ్‌లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలతో కేటీఆర్‌కు ఉన్న అనుబంధం నేపథ్యంలో ఆయన పాల్గొనడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు. కేటీఆర్‌ను కలిసిన ప్రతినిధి బృందంలో గల్ఫ్ తెలంగాణ ఫోరం వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు ఆకుల సురేందర్‌తో పాటు జయంత్‌కుమార్, అభినవ్, ఆకుల కళ్యాణ్, లత తదితరులు ఉన్నారు.



## ఉద్యోగుల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన అన్నారు. ప్రజాప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని హెల్త్ కార్డు పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఉద్యోగుల ఆరోగ్యం, వారి కుటుంబాల సంక్షే మం విషయంలో ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా, నిబద్ధతతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈహెచ్‌ఎస్ పథకాన్ని విజ యవంతం చేయడంలో అధికారులు, ఉద్యోగ సంఘాలు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఉప ముఖ్యమంత్రి పిలుపుని చ్చారు. సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, ఆరోగ్య, వైద్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టీనా, హోంశాఖ కార్యదర్శి మోగితా రాణా, ఈహెచ్‌ఎస్ సీఈఓ హనుమంతు, ఉద్యోగ సంఘాల నాయ కులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫోటోనిక్స్ రంగంలో తెలంగాణను కీలక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (వార్తా వేదిక సూర్య):

సిలికాన్ ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి అత్యా ధునిక సాంకేతిక రంగాల్లో తెలంగాణను దేశంలోనే కీలక కేం ద్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ దిశగా 'తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్' కు దశలవారీ వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చడంపై నీతి ఆయోగ్ సభ్యుడు డా. వీకే సారస్వత్‌తో చర్చిం చారు. ఆదివారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాల యంలో మంత్రి శ్రీధర్‌బాబుతో డా. వీకే సారస్వత్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో సిలికాన్ ఫోటోనిక్స్ రంగానికి ఉన్న అవకాశాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృ తంగా చర్చించారు. ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ భవిష్యత్ ప్రణాళికలు, భారత సెమీకండక్టర్ మిషన్–2.0తో తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్‌ను అనుసంధానించే అవకాశాలను సమీక్షించారు. పరిశోధన నుంచి తయారీ వరకు సమగ్ర వ్యవస్థరాష్ట్రంలో పరిశోధన నుంచి వాణిజ్య స్థాయి తయారీ వరకు సమగ్ర సిలికాన్ ఫోటోనిక్స్ వ్యవస్థను అభివృద్ధి చేయ డంపై సమావేశంలో అభిప్రాయాలు పంచుకున్నారు. రూపక ల్పన, పరిశోధన, తయారీ, ప్యాకేజింగ్, పరీక్షలు, సరఫరా వ్యవస్థలను అనుసంధానించేలా కార్యాచరణ రూపొందించా ల్సిన అవసరంపై చర్చించారు. పరిశోధన ఫలితాలను వాణిజ్య పరమైన సాంకేతిక పరిష్కారాలు, ఉత్పత్తులుగా మార్చేలా పరిశ్రమలు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. అధునాతన ఫోటోనిక్ ప్యాకేజింగ్, కలిపి అమర్చే కాంతి సాంకేతికత వంటి తదుపరి తరం సాంకేతిక రంగాల్లో తెలంగాణను కీలక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు తెలిపారు.క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంలో సహకారానికి ఆహ్వానంత్వరలో ఏర్పాటు చేయనున్న క్వాంటం కంప్యూటింగ్ అత్యుత్తమ పరిశోధనా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని డా. వీకే సారస్వత్‌ను మంత్రి ఆహ్వానించారు. ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్ రంగాలపై ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న సలహా మండలికి నాయకత్వం వహించాలని కూడా కోరారు. ఫోటోనిక్స్, క్వాం టం కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రం గాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని డా.వీకే సారస్వత్ తెలిపారు. పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంపొందించేం దుకు రాష్ట్ర ప్రభుత్వానికి తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. సమావేశంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూ నికేషన్స్ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఏఎస్ రమేష్ పాల్గొన్నారు.

## బాసర అభివృద్ధికి రూ.346 కోట్లతో పనులు

హైదరాబాద్ సెప్టెంబర్ 6 (వార్తా వేదిక సూర్య):

ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. గోదావరి పుష్కరాల నేపథ్యంలో మొత్తం రూ.346 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం బాసరలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ గోదారమ్మకు జలహారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి జూపల్లి అనంతరం గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఘాట్ల నిర్మాణం, పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.22 కోట్లతో పుష్కర ఘాట్ల నిర్మాణం, పునరుద్ధరణ పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఘాట్లను ఆధునీకరించి మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు.ఆలయ అభివృద్ధికి రూ.324 కోట్లుబాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధికి రూ.324 కోట్లతో చేపట్టనున్న పనులకు కూడా ప్రభుత్వం శంకుస్థాపన చేయనుంది. ఆలయ అభివృద్ధితో బాసర పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత మరింత పెరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. భక్తులకు అవసరమైన మౌలిక వసతులను విస్తృతంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్లు, రహదారులు, తాగునీరు, ఇతర మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. బాసరలో పుష్కర భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఘాట్ల ఆధునీకరణతో పాటు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. పుష్కరాల సమయంలో భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, బాసర ఆలయ ఈఓ అంజనాదేవి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి



## కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ భారీ ర్యాలీ

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 (వార్త వేదిక సూర్య ) :**
కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫల మైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనను నిరసిస్తూ కార్వాన్ నియోజకవర్గంలో భారీ ఆటో, బైక్ ర్యాలీ నిర్వహించారు. గుడిమల్కాపూర్ డివిజన్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నుంచి ఆటోలు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీ ప్రారంభమైంది. అక్కడి నుంచి యాదవ్ భవన్ చౌరస్తా, గుడ్డి మల్కాపూర్ కూరగాయల మార్కెట్, లక్ష్మీనగర్ చౌరస్తా, రింగ్ రోడ్ చౌరస్తా, లంగర్ హౌస్ గాంధీ విగ్రహం, రింగ్ రోడ్, రామ్‌సింగ్‌పుర, పటేల్ హోటల్, దర్బార్ మైసమ్మ ఆలయం, ఉప్పర్ బస్తీ, అన్నపూర్ణ దేవాలయం, జాఫర్ కూడలి మీదుగా కొనసాగింది.అనంతరం పూలే చౌరస్తా, గోల్డెన్ ప్యాలెస్ చౌరస్తా వరకు ర్యాలీ సాగి అక్కడ ముగిసింది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు, యువకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమం లో కార్వాన్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఠాకూర్ జీవన్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ ర్యాలీలో అంబటి శ్రీనివాస్, శివరాత్రి రాములు, గున్నాల రంగారెడ్డి, సత్తి గౌడ్, బుర్హాన్ పాషా, మాజీ ఎంపీటీసీ చందు పటేల్, తిరుపతి, నరసింహాచారి, శ్రీను, రాజేందర్, మధు, నరేష్ . కార్వాన్ నియోజకవర్గ యువ నాయకులు కిషోర్, జగ్జీవన్‌తో పాటు పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మణికొండలో భగీరథ సగర సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**- భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 ( వార్త వేదిక సూర్య ):**





మణికొండలో నూతనంగా నిర్మించిన శ్రీ భగీరథ సగర (ఉప్పర) సంఘం కమ్యూనిటీ హాల్‌ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా, ఉత్సాహభరితంగా జరిగింది. కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ భగీరథ సగర (ఉప్పర) సంఘం సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు. నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ సంఘ సభ్యుల సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సమావేశాలు, వివాహాలు, ఇతర శుభకార్యాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సంఘం అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధిలో సంఘాలు కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో భగీరథ సగర (ఉప్పర) సంఘం నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహణ

**పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 06(వార్త వేదిక సూర్య)**



ఆరోగ్యమే మహాభాగ్యం ఉచిత వైద్య శిబిరాన్ని పద్మశాలి సంఘ నేతలందరూ సద్వినియోగం చేసుకోవాలని సంఘ అధ్యక్షులు మంద జగన్ తెలిపారు. ఆదివారం చిలకలగూడ పార్క్ లో సికింద్రాబాద్ పద్మశాలి సంఘం వైస్ ప్రెసిడెంట్ మర్పల్లి రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ చేనేత అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చిక్క దేవదాసు మాట్లాడుతూ..ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ చింతకింది మల్లేష్, ఆర్గనైజింగ్ డిండిగాల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు భువన్ రిభు పోరాటం.. అంతర్జాతీయ గుర్తింపు

**- నవంబర్ 27ను అంతర్జాతీయ బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవంగా గుర్తించే నిర్ణయానికి అశ్రిత స్వాగతం**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 ( వార్త వేదిక సూర్య ) :**
బాల్య వివాహాల నిర్మూలన కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభు సాగిస్తున్న నిరంతర పోరాటానికి అంతర్జాతీయ గుర్తింపు లభించడం పట్ల అశ్రిత సామాజిక సంస్కరణ ఏకీకరణ, ఆలోచన సంఘం హర్షం వ్యక్తం చేసింది. నవంబర్ 27ను అంతర్జాతీయ బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవంగా గుర్తించే దిశగా ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించింది. పిల్లల న్యాయమైన హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన కోసం భువన్ రిభు నేతృత్వంలో సాగుతున్న ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరిస్తోందని అశ్రిత ప్రతినిధులు తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణ ఉద్యమాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు చేసిన కృషికి భువన్ రిభుతో పాటు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థకు అశ్రిత తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అశ్రిత డైరెక్టర్ ఎస్. నాగరాజు మాట్లాడుతూ... బాల్య





వివాహాల నిర్మూలనకు చట్టపరమైన చర్యలతో పాటు విస్తృతమైన సామాజిక చైతన్యం అవసరమన్నారు. పాఠశాలలు, పంచాయతీలు, గ్రామాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాలికలు తమ విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ జిల్లాలో అశ్రిత ఆధ్వర్యంలో ఇప్పటివరకు 242 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు తెలిపారు. అశ్రిత కార్యక్రమ నిర్వాహకుడు వి. పర్వతాలు మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామస్థాయి నుంచి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బాలికకు విద్య, రక్షణ, సమాన అవకాశాలు అందేలా సమాజంలోని అన్ని వర్గాలు భాగస్వాములు కావాలని కోరారు. అశ్రిత సమన్వయకర్త మాధవి రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలను కేవలం సామాజిక సమస్యగా కాకుండా బాలల హక్కుల ఉల్లంఘనగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు పిల్లల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం భువన్ రిభు, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ చేస్తున్న కృషి మరింత బలోపేతం కావాలని, బాల్య వివాహాలు లేని సమాజ నిర్మాణం కోసం ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా మరింత విస్తరించాలని అశ్రిత ప్రతినిధులు ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై ఆటో కార్మికుల నిరసన గళం

**మాజీ కార్పొరేటర్లు - కంది శైలజ, డాక్టర్ హేమ సామల**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 06(వార్త వేదిక సూర్య)**
మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం వారసిగూడ చౌరస్తా నుండి సీతాఫల్మండి, పార్సీగుట్ట, ఆర్ట్స్ కాలేజ్ మీదుగా మాజీ కార్పొరేటర్లు కంది శైలజ, డాక్టర్ హేమ సామల అధ్వర్యంలో ఆటో కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కంది శైలజ మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12,000 ఆర్థిక సహాయం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆ హామీని అమలు చేయలేదని నాయకులు విమర్శించారు. దీంతో ఒక్కో ఆటో కార్మికుడికి రెండేళ్లకు సంబంధించిన రూ.24,000 బకాయిలు ఉన్నాయని పేర్కొంటూ, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, 1000 రోజుల పాలనలో వివిధ వర్గాల ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని నాయకులు ఆరోపించారు. ముఖ్యంగా ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కంది నారాయణ,రాజేష్,







మస్తాన్ బాబా, సచిన్, విజయ్, శైలేందర్, ఆంజనేయులు గౌడ్, సుజాత, సుమలత, మానస గీత, లత, సులోచన, నందిత, సుమ, ఫరీదా, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె చెరువు వద్ద హత్య కేసులో ముగ్గురు అరెస్ట్



**- పాత కక్షలు, గంజాయి విక్రయ వ్యవహారమే హత్యకు కారణం**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్, 06 ( వార్త వేదిక సూర్య ) :**
మైలార్‌దేవ్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని పల్లె చెరువు సమీపంలో ఈ నెల 2వ తేదీ రాత్రి జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అదుపు లోకి తీసుకుని అరెస్టు చేశారు. మైలార్‌దేవ్‌పల్లి, అలీనగర్‌కు చెందిన 52 ఏళ్ల మహ్మద్ ఖాజా మియా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆయన కుమారుడు మహ్మద్ ఖాజీ సోహైల్ హత్యకు గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడు మైలార్‌దేవ్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌గా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా సయ్యద్ అర్షద్ అలియాస్ అల్తమాష్ చాకు అలియాస్ బడా ముజ్రిమ్‌తో పాటు మహ్మద్ అబ్దుల్ రహీమ్, మహ్మద్ ఇషాక్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో గతంలో మృతుడికి, నిందితులకు మధ్య ఉన్న కక్షలతో పాటు గంజాయి విక్రయానికి సంబంధించిన వ్యవహారాల్లో మృతుడు నిందితులను బెదిరిస్తున్నట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఎలాగైనా సోహైల్‌ను హత్య చేయాలని ముగ్గురు నిందితులు నిర్ణయించుకున్నట్లు విచారణలో తేలింది. పథకం ప్రకారం సెప్టెంబర్ 1వ తేదీ రాత్రి సుమారు 9 గంటల సమయంలో మృతుడు, నిందితులు కలిసి మద్యం సేవించారు. అనంతరం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో అబ్దుల్ రహీమ్, మహ్మద్ ఇషాక్‌లు ద్విచక్ర వాహనంపై సోహైల్‌ను పల్లె చెరువు వైపు తీసుకెళ్లి, అబ్దుల్ కరీం ట్రేడర్స్ సమీపంలో అతనిపై దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.

హత్య జరిగిన విషయాన్ని వారు సయ్యద్ అర్షద్‌కు తెలియజేశారు. అనంతరం మృతుడు నిజంగా మరణించాడో లేదో నిర్ధారించుకోవడంతో పాటు, సంఘటనా స్థలంలో ఉన్న కత్తులను తీసుకురావాలని అర్షద్ సూచించినట్లు పోలీసులు తెలిపారు.

నిందితులు సంఘటనా స్థలానికి వెళ్లి సోహైల్ మృతి చెందినట్లు నిర్ధారించుకున్న అనంతరం, హత్య సమయంలో ధరించిన దుస్తులు, హత్యకు ఉపయోగించిన కత్తులను వినాయక్‌నగర్ కళ్ల కాంపౌండ్ సమీపంలోని చెత్తకుప్పల వద్దకు తీసుకెళ్లి తగులబెట్టినట్లు విచారణలో వెల్లడైంది. నిందితులు చూపించిన ప్రదేశంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి రెండు కత్తులు, మరో కత్తితో పాటు నిందితుల వద్ద ఉన్న మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ప్రధాన నిందితుడు సయ్యద్ అర్షద్‌పై గతంలో 13 కేసులు, మహ్మద్ అబ్దుల్ రహీమ్‌పై రెండు కేసులు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

రాజేంద్రనగర్ ఉప పోలీసు కమిషనర్, చాంద్రాయణగుట్ట సహాయ పోలీసు కమిషనర్ పర్యవేక్షణలో పోలీసులు కేసును దర్యాప్తు చేసి, సెప్టెంబర్ 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటల సమయంలో నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ఓబీసీ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎస్. రవికుమార్ ముదిరాజ్ ఏకగ్రీవ ఎన్నిక

**కుల గణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలి.. క్రీమీలేయర్ విధానాన్ని రద్దు చేయాలి: ఎస్. రవికుమార్ ముదిరాజ్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ఓబీసీ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎస్. రవికుమార్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ ఉద్యోగులు, ప్రజల సంక్షేమం, హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా చేపట్టనున్న కుల గణనలో ఓబీసీల కోసం ప్రత్యేక కాలమ్‌ను తప్పనిసరిగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఓబీసీల జనాభాకు సంబంధించిన కచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి వస్తే, వారి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఓబీసీలకు అమలవుతున్న క్రీమీలేయర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (ఎన్ సి బి సి) విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రవికుమార్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా కమిషన్‌లో పూర్తి స్థాయి సభ్యుల నియామకం జరగకపోవడం వల్ల ఓబీసీ ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వెంటనే ఎన్‌సీబీసీకి పూర్తి స్థాయి బాడీని నియమించాలని కోరారు.

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కేంద్ర ప్రభుత్వ



కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు (గ్రాఖం) మరియు ఇతర కేంద్ర సంస్థలను ఎన్‌సీబీసీ బృందం క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆయన కోరారు. ఆయా సంస్థల్లో ఓబీసీ ఉద్యోగులకు అందుతున్న అవకాశాలు, రిజర్వేషన్ల అమలు, ఎదురవుతున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యల సేకరణ

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కేంద్ర ప్రభుత్వ సంస్థలను స్వయంగా సందర్శించి ఓబీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో సేకరిస్తానని ఎస్. రవికుమార్ ముదిరాజ్ తెలిపారు. సేకరించిన సమస్యలను సమగ్ర నివేదికగా రూపొందించి, త్వరలోనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీని కలిసి ఓబీసీ ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఓబీసీల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్ర ఓబీసీ ఉద్యోగుల ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేసి, రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యాచరణ చేపడతామని రవికుమార్ ముదిరాజ్ పేర్కొన్నారు.



## భక్తిశ్రద్ధల మధ్య శ్రీ ఓంకారేశ్వర శివాలయం

**--శ్రీ భక్త మార్కండేయ దేవాలయం నాల్గవ వార్షికోత్సవ వేడుకలు**

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 06 (వార్త వేదిక సూర్య):**
కూకట్ పల్లి నియోజకవర్గం పాపిరెడ్డినగర్ కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని రోడ్ నంబర్--4, సి బ్లాక్‌లోని శ్రీ ఓంకారేశ్వర శివాలయం--శ్రీ భక్త మార్కండేయ దేవాలయం నాల్గవ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించు కుని ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరనగర్ (కూకట్‌పల్లి) డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాపిరెడ్డినగర్ పోటీ చేసిన అధ్యక్ష అభ్యర్థి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.

చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఘన సన్మానం వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి తమ ఆత్మీయ అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డినగర్ సీనియర్ నాయకులు అక్కిరెడ్డి, అనంత రాములు, ఆడెపు ప్రభాకర్, వనం ఆంజనేయులు, సాంబశివుడు, నర్సింహులు, సుదర్శన్, దశరథ్, నగేష్, కిరణ్, మల్లికార్జున్, రమేష్, ప్రభాకర్, కృష్ణ, వినయ్, విష్ణు, జగదీష్, శివ, అరవింద్ తదితర సీనియర్ నాయకులతో పాటు పద్మశాలి సంఘం సభ్యులు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికత, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి.

## గాజులరామారంలో కోటి దీపోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

**ఆధ్యాత్మిక వైభవానికి గాజులరామారం వేదిక --- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 06 (వార్త వేదిక సూర్య)**



గాజులరామారం: ఆధ్యాత్మికత, భక్తిభావం, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిర్వహించనున్న కోటి దీపోత్సవం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ఆదివారం ఆవిష్కరించారు.

గాజులరామారంలోని చితారమ్మ ఆలయ ప్రాంగణంలో శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరిదేవి సిద్ధి పీఠం వారి ఆధ్వర్యంలో ఈ కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించిన కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను ప్రజల్లో మరింతగా పెంపొందించేందుకు ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.

కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అంతయ్య గౌడ్, ఇంద్రసేనారెడ్డి, బాలరాజ్ శ్రీ నకులేశ్వరిదేవి సిద్ధి పీఠం ప్రతినిధులు నందు పంతులు స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, మోతే శ్రీనివాస్ యాదవ్,ఆర్వ వెంకట్, ప్రభాకర్ రెడ్డి, షాకీర్,తోసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 110
సోమవారం
07 సెప్టెంబర్ 2026



## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

### - దివ్యాంగ ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బస్వరాజ్

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 6:
ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని దివ్యాంగ ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బస్వరాజ్ తెలిపారు. టీజీఈ జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి
పిలుపు మేరకు నాంపల్లి ఎక్జిబిషన్ గ్రౌండ్ లో ఉద్యోగుల సంకల్ప సభకు దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున సభకు హాజరైనట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు పి ఆర్ సి , పెండింగ్ డి ఎ లు వెంటనే ఇవ్వాలని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్య లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా సంఘం తరపున జిల్లా దివ్యాశీగ ఉద్యోగులు అంజన్న, రవీందర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, వార్త వేదిక సెప్టెంబర్ 06:



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సంయుక్త సమావేశం అనంతరం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఇతర ఎమ్మెల్యేలతో కలిసి కేసీఆర్ మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు తదితర అంశాలపై చర్చించారు. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ ప్రజల సమస్యలపై మరింత సమర్థవంతంగా పోరాటం చేయాలి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ మరింత బలంగా పనిచేసేందుకు పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు సమిష్టిగా ముందుకు సాగాలి. సమావేశంలో ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ వేదికగా మంథనికి అరుదైన గౌరవం

### లి లయన్ బుద్దార్తి సతీష్ కుమార్‌కు ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు

మంథని, వార్త వేదిక సూర్య, సెప్టెంబర్ -06:



సామాజిక సేవలో తమదైన శైలిలో దూసుకుపోతున్న లయన్స్ క్లబ్ విజన్ కేర్ ప్రతిష్టాత్మక అవార్డును కైవసం చేసుకుంది. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320+ ఆధ్వర్యంలో ఆదివారం రోజున రామగుండంలోని ఆర్.ఆర్.గార్డెన్స్‌లో అట్టహాసంగా నిర్వహించిన వార్షిక పురస్కారాల ప్రదానోత్సవంలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షుడు లయన్ బుద్దార్తి సతీష్ కుమార్ ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డును అందుకున్నారు.
సమాజ శ్రేయస్సే ధ్యేయంగా,పేదలకు విశేష సేవలందిస్తూ క్లబ్ అభివృద్ధికి సతీష్ కుమార్ చేసిన కృషికి గాను ఈ ఘన సత్కారం దక్కింది. ఈ సందర్భంగా వేదికపై లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు ఆయనను శాలువాతో కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పూదరి దత్తాగౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ, సతీష్ కుమార్ నాయకత్వంలో క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేసింది. ఈ అవార్డు క్లబ్ బాధ్యతను మరింత పెంచింది అని పేర్కొంటూ సతీష్ కుమార్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొని సతీష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ మండల స్థాయి సమావేశానికి భారీగా తరలిరావాలి

### లి సర్పంచ్ సంగెం అరుణ - గట్టయ్య

మంథని, వార్త వేదిక సూర్య దినపత్రిక, సెప్టెంబర్ -06:



మంథని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఖానాపూర్ గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య తెలిపారు. పార్టీ నాయకులు శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, పార్టీ విజయానికి ఐక్యతే ప్రధాన ఆయుధమని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కుటుంబ సభ్యుడు సమావేశాన్ని బాధ్యతగా భావించి ఉదయం 11 గంటలకు అంబేద్కర్ చౌరస్తాకు చేరుకోవాలని సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య విజ్ఞప్తి చేశారు.

# ఐక్యంగా ఉద్యమిస్తేనే జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం !

### - జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి
### - జర్నలిస్టులకు క్రమశిక్షణ చాలా అవసరం
### - రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏకే పైసల్
### - నారాయణఖేడ్‌లో టీయూడబ్ల్యూజే-- ఐజేయూ సర్వసభ్య సమావేశం

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 6
జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయి నుంచి గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని, ఐక్యంగా ఉద్యమిస్తామని టీయూడబ్ల్యూజే-- ఐజేయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన యూనియన్ సర్వసభ్య సమావేశంలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలు, సంఘం బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల్లో జర్నలిస్టులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ, మండల స్థాయిలో పనిచేసే జర్నలిస్టుల సమస్యలను ప్రత్యేకంగా నమోదు చేసి జిల్లా కమిటీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ అందేలా చూడడంతో పాటు ఇంటి స్థలాలు, ఆరోగ్య భద్రత విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. చిన్న, మధ్య తరహా పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులతో పాటు ఎలక్ట్రానిక్ మీడియా, ఫొటో జర్నలిస్టులకు సమాన ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యత్వ విస్తరణతో పాటు మండల స్థాయి కమిటీలను మరింత క్రియాశీలం చేయాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. పైసల్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకు సంఘటిత శక్తే ప్రధాన బలమన్నారు. సమస్య ఏ ఒక్క జర్నలిస్టుదైనా యూనియన్ సమస్యగా భావించి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా యూనియన్ కృషి



చేస్తుందని తెలిపారు. సమావేశంలో జిల్లా, నియోజకవర్గ నాయకులు, ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొని స్థానిక సమస్యలను వివరించారు. రాష్ట్ర ప్రతినిధి బాసిత్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు సిద్దన్న పాటిల్,
జిల్లా ప్రధాన కార్యదర్శి రు మాండ్ల అనిల్, ఉపాధ్యక్షులు శ్రీనాథ్ మతీన్,ఆర్ సత్యనారాయణ రెడ్డి, మల్లేశం,
జాయింట్ సెక్రటరీలు ఉల్లిగడ్డల శివకుమార్ , శ్రీనివాసరెడ్డి ,,ఎంఏ రవూఫ్
ఆర్గనైజింగ్ సెక్రటరీలు విలాస్ విల్సన్ ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఆసిఫ్, ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, కోశాధికారి శ్రీధర్ జైన్,
చిన్న , మధ్య తరహా పత్రికల సంఘం ప్రధాన కార్యదర్శి చవాన్ ఈశ్వర్, కోశాధికారిగా లక్ష్మణ్ , ఉపాధ్యక్షుడు నజీర్,
సదాశివపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హాజీ జహీరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మీనాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ భారీ నిరసన





### ఆటో కార్మికుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం -- పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 ( వార్త వేదిక సూర్య ) :
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఆటో ర్యాలీ తీశారు. అనంతరం ఆరామైసమ్మ దేవాలయం వద్ద ఆటో కార్మికులను ఉద్దేశించి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. రైతులు, ఆటో కార్మికులు, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆటో కార్మికుల పొట్టకొట్టారు అని కార్తీక్ రెడ్డి మండిపడ్డారు. సరైన ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించకుండా తీసుకున్న నిర్ణయాలతో ఆటో కార్మికుల జీవనోపాధిని దెబ్బతీశారని ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆటో కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు, పంటలకు మద్దతు ధర వంటి హామీల అమలులో కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు. విత్తనాలు, ఎరువుల కోసం రైతులు మళ్లీ క్యూలైన్లలో నిలబడే పరిస్థితి రావడం ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగిన తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం 'మార్పు' పేరుతో వెనక్కి నెట్టిందని కార్తీక్ రెడ్డి ధ్వజమెత్తారు.
కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బాధితుల తరపున బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి, మాజీ మేయర్ ప్రేమ్ గౌడ్, ఎన్. నాగరాజు, నవీన్, రవీందర్ రెడ్డి, ఎస్. వెంకటేష్, మాజీ కౌన్సిలర్ రాము యాదవ్, అక్యం రాఘవేందర్ యాదవ్, మైసిరెడ్డి, అశోక్ కుమార్, జీవన్ దాస్, ఎడ్లపాడు సూర్యం, రామస్వామి,
గంజి రాజు, కొంపల్లి జగదీష్, శాంతి నాయక్, సునీల్, వినోద్, మోహన్, రామకృష్ణ, సింహాచలం, పలు డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో టిఆర్పి భారీ బహిరంగ సభ

### రంగారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షుడిగా షరఫుద్దీన్ హమీద్ నియామకం

మహేశ్వరం సెప్టెంబర్ 06 వార్త వేదిక సూర్య :
తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్పల్లి, షాహీన్ నగర్ ప్రాంతాలలో భారీ రాజకీయ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా జల్పల్లి కమాన్ వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం షాహీన్ నగర్ లోని టీఎంజీ సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో అత్యంత వైభవంగా భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభకు స్థానిక యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చి తీన్మార్ మల్లన్న సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా తీన్మార్ మల్లన్న ఈ సభలో ముఖ్య స్థానిక నాయకులకు నియామక పత్రాలను అందజేశారు.
షరఫుద్దీన్ హమీద్ ను రంగారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షుడిగా,
మహమ్మద్ మజహర్ అలీ కి బాలాపూర్ మండల



మైనారిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు.
ఈ భారీ బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా ఎంబీటీ పార్టీ అధ్యక్షుడు అమ్జద్ ఉల్లా ఖాన్, ఎంజేపీ అధ్యక్షుడు అబ్దుల్ మజీద్ షోయబ్, సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్, అబ్దుల్ రౌఫ్, వహీద్, ఫారూఖ్, నయీమ్, సలీమ్, అజీమ్ ఖాన్, ఫైసల్ ఖాన్ లతో పాటు మరికొందరు ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.
స్థానిక యువత చూపిన ఉత్సాహాన్ని అభినందిస్తూ, షరఫుద్దీన్ హమీద్ మరియు వారి బృందం చేసిన క్షేత్రస్థాయి కృషిని తీన్మార్ మల్లన్న కొనియాడారు. రాబోయే రోజుల్లో రంగారెడ్డి జిల్లాలో మైనారిటీల తరపున టిఆర్పి మరింత బలంగా పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.



# నల్లగొండ



## బండి సంజయ్ సోదరుడి కుమార్తె వివాహ విందుకు బుక్క వేణుగోపాల్ హాజరు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 ( వార్త వేదిక సూర్య ) :
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సోదరుడు శ్రవణ్ కుమార్ కుమార్తె వివాహ విందు కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు బుక్క వేణుగోపాల్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన కుమార్ యాదవ్, బుర్రకుంట సంజీవ, నాగేష్ గౌడ్, బుక్క ప్రవీణ్, కనకమామిడి విష్ణు, వినోద్, నాగేష్, అనిల్ యాదవ్, మహేష్, అంజి తదితరులు, పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15 ఏళ్ల బాలుడు అదృశ్యం

శంషాబాద్, సెప్టెంబర్ 06: వార్త వేదిక సూర్య



పెద్దగోల్కొండకు చెందిన 15 ఏళ్ల బాలుడు యాపచెట్టు నవతేజ్ అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నవతేజ్ 10వ తరగతి చదువుతున్నాడు. సెప్టెంబర్ 6న ఉదయం 6:30 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిన బాలుడు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. అదృశ్యమైన సమయంలో నవతేజ్ లైట్ గ్రీన్ కలర్ టీషర్ట్, బ్లూ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలుడి ఆచూకీ కోసం బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో గాలిస్తున్నారు. బాలుడు ఎక్కడైనా కనిపించినా, అతని ఆచూకీ తెలిసినా వెంటనే 9573306032, 8187867439, 9603876990 నంబర్లకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, సెప్టెంబర్ -06, వార్త వేదిక సూర్య :



మంథని మండలం స్వర్ణపల్లి గ్రామంలో జంగా బుచ్చమ్మ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి అలాగే ఆరెంద గ్రామంలో మాసిరెడ్డి భూమరెడ్డి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. గుంజపడుగు గ్రామంలో ఇందారపు రాజమలమ్మ ఇటివల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి , ఆవిడపు ఒదమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి అలాగే చింతం రాజేశ్వరి ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఆయన వెంట శంకర్ గౌడ్, శ్రీనివాస్, పిల్లి సత్తయ్య, స్థానిక బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వాదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 6 (వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ లోని వైష్ణవి పంక్షన్ హాల్ లో జరిగిన శ్రీ బయ్య లక్ష్మమ్మ, రాములు యాదవ్ గారి కుమారుడు సాయి కుమార్ యాదవ్ ---నవనితల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, జంగయ్య,హరి నాయక్, జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్‌బాబుతో నీతి ఆయోగ్ సభ్యుడు డా. వీకే సారస్వత్ భేటీ

మంథని, సెప్టెంబర్ -06, వార్త వేదిక సూర్య:
నీతి ఆయోగ్ సభ్యుడు డా. వీకే సారస్వత్ ఆదివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సిలికాన్ ఫోటోనిక్స్ రంగంలో ఉన్న అవకాశాలను తెలంగాణ అందిపుచ్చుకునేలా 'తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్'కు దశలవారీ వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడంపై ప్రధానంగా చర్చించారు. ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ భవిష్యత్ కార్యాచరణ, ఇండియా సెమీకండక్టర్ మిషన్--2.0తో 'తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్'ను అనుసంధానించేందుకు గల అవకాశాలపై సమీక్షించారు. రాష్ట్రంలో పరిశోధన నుంచి వాణిజ్య స్థాయి తయారీ వరకు సమగ్ర సిలికాన్ ఫోటోనిక్స్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయడం, డిజైన్, పరిశోధన, తయారీ, ప్యాకేజింగ్, టెస్టింగ్, సరఫరా వ్యవస్థలను అనుసంధానించడంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పరిశోధన ఫలితాలను వాణిజ్యపరమైన సాంకేతిక పరిష్కారాలు, ఉత్పత్తులుగా మలిచేలా పరిశ్రమలు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు



తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రాబోయే రోజుల్లో అధునాతన ఫోటోనిక్ ప్యాకేజింగ్, కో-ప్యాకేజ్డ్ ఆప్టిక్స్ లాంటి తదుపరి తరం సాంకేతికతల్లో తెలంగాణను కీలక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. అందుకు అనుగుణంగా నిపుణులు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలతో కలిసి సమగ్ర కార్యచరణ ప్రణాళికను రూపొందించడంపై ఇప్పటి నుంచే దృష్టి సారించామన్నారు. త్వరలో ఏర్పాటు చేయనున్న 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్'లో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని డా. వీకే సారస్వత్‌ను మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానించారు. ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే అడ్వైజరీ కౌన్సిల్‌కు నేతృత్వం వహించాలని కూడా కోరారు. ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్ లాంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని డా.వీకే సారస్వత్ పేర్కొన్నారు. ఈ రంగాల్లో పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు తనవంతు సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తానన్నారు. సమావేశంలో ఐటీఈసీ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ సీఈవో ఏఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్



## చందనపల్లి లో ఘనంగా బోనాల పండుగ..

: మండలంలోని చందనపల్లి గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంధుమిత్రులతో కలిసి మహిళలు బోనాలు ఎత్తుకొని ఆడుత పాడుత గ్రామదేవతల దేవాలయాలకు చేరుకొని గ్రామ దేవతలకు బోనం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెద్ది లక్ష్మీ గోవర్ధన్ మాట్లాడుతూ బోనాల పండుగ మన సంస్కృతికి, సాంప్రదాయానికి మనలోని ఐక్య మత్యానికి ప్రతీక అని ఇలాంటి పండుగను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులతో మన గ్రామం సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ గ్రామ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పుల మురళి, తెలుగు మల్ల శ్రీను, ఏశ మల్ల గురువయ్య, తెలుగు మల్ల రామలింగయ్య, రవి, తెలుగు మల్ల అనిల్, గాదరి సాయి, వార్డు సభ్యులు, మహిళలు గ్రామస్తులు, కుల పెద్దలు తదిరులు పాల్గొన్నారు.

## జక్కుల వెంకటయ్య ను పరమార్శించిన కేతావత్ బీల్యా నాయక్

దేవరకొండ సెప్టెంబర్6 ( వార్త వేదిక సూర్య ):-



పీఏపల్లి మండల పరిధిలోని వద్దిపట్ల గ్రామానికి చెందిన జక్కుల వెంకటయ్య యాక్సిడెంట్స్ అయి కాలికి గాయాలు కావడంతో ఇంటి దగ్గర రే వుండా వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన ,ఆర్థిక సహాయం చెసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయిని బోయిన శ్రీనివాస్, పడమటి తండ సర్పంచ్ కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ కుంటిగోర్ల వెంకటయ్య, శ్రీను, జైపాల్ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## గోడకొండ్ల బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కేతావత్ బీల్యా నాయక్ ఘన స్వాగతం పలికిన ప్రజానికం

దేవరకొండ సెప్టెంబరు 6 (వార్త వేదిక సూర్య):-



చింతపల్లి మండల పరిధిలోని గౌడకొండ్ల గ్రామంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ వేలాది మంది తో ఘన స్వాగతం పలికిన స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా కేతావత్ బీల్యా నాయక్ మాట్లాడుతూ నాపై అబిమానంతో ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికిన స్థానిక ప్రజాప్రతినిధులు,నా బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఆ అమ్మవారి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా మెలగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశగోని వెంకటయ్య,ఉప సర్పంచ్ ఖలీల్ భాహి,అంకం శ్రీను,గనగోని అశోక్,పర్వతాలు, గ్యార పోషయ్య,బోడ్డు మధు, పోలేపల్లి నరేష్,ఆర్కపల్లి శేఖర్,బాదేపల్లి లాలు,మదారు,శ్రావణ్, శివ,సాయి మహేష్,రవి,హరి నాయక్, జైపాల్ నాయక్, స్థానిక నాయకులు,వీరాబిమానులు తదితరులు పాల్గొన్నారు

## శిక్ష రత్న అవార్డు అందుకున్న డాక్టర్ కె మల్లికార్జున్

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 6 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ అధ్యాపకుడు డాక్టర్ కె మల్లికార్జున్ కు శిక్ష రత్న అవార్డు రావడం జరిగింది. హైదరాబాదులోని రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కన్హ మెడిటేషన్ సెంటర్ లో హరి యూనివర్సిటీ లో తనకు అవార్డు అందజేయడం జరిగింది. ఉపాధ్యాయ వృత్తిలో తను చేసిన సేవకు తెలంగాణ హైయెర్ ఎడ్యుకేషన్ చైర్మన్ వి బాలకృష్ణారెడ్డి, హరి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ కె మల్లికార్జున్ అవార్డు అందజేయడం జరిగింది.తనకు ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని అవార్డు వల్ల తన బాధ్యత ఇంకా పెరిగిందని అవార్డు అందుకున్న డాక్టర్ మల్లికార్జున్ తెలియజేశాడు. తనకు అవార్డు రావడం కాలేజీకి ఎంతో గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే శ్రీనివాసరాజు, ఇంగ్లీష్ విభాగ అధిపతి ఈ రామ్ రెడ్డి, లైబ్రేరియన్ రాజారామ్ ఇతర అధ్యాపక బృందం డాక్టర్ మల్లికార్జునను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున్ కళాశాల ప్రిన్సిపల్ కు తోటి అధ్యాపకులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే బాలు నాయక్ రాజీనామా చేయాలి

### రోడ్ల ఆధారాలతో బీఆర్ఎస్ సంచలన సవాల్.. బినామీ ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధం

దేవరకొండ సెప్టెంబర్ 6 ( వార్తా వేదిక సూర్య):-



పెద్ద అడిసర్లపల్లి మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం నాడు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అంగడిపేట చౌరస్తాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ఆరోపణలకు రోడ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్, ఇతర ఆధారాలను చూపిస్తూ సమాధానం ఇచ్చారు

పి.ఎ.పల్లి మండలంలో గత పదేళ్లలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని ఎమ్మెల్యే బాలు నాయక్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ హయాంలో పూర్తయిన పి.ఎ.పల్లి--మునవత్ తండా రోడ్డుకు రూ.1.90 కోట్లు, అంగడిపేట రోడ్డుకు రూ.1.90 కోట్లు, సూర్యపల్లి--గుడిపల్లి రోడ్డుకు రూ.2.72 కోట్లు, కేశవపల్లి--గుడిపల్లి సీసీ రోడ్డుకు రూ.1.60 కోట్లతో చేపట్టిన పనులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను వారు ప్రదర్శించారు. గుడిపల్లి హెడ్‌క్వార్టర్ రోడ్లకు సంబంధించిన ఆధారాలను కూడా చూపించారు

ఎమ్మెల్యే 100 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన రోడ్డు పనులు 1000 రోజులు అవుతున్నా పూర్తి కాలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రూ.8.40 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టాల్సిన మోసంగి--ముసలమ్మ చెట్టు రోడ్డు పనులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంజూరైన 23 ఆయకట్టు రోడ్లు అప్పటి జెడ్పీటీసీ కీర్తిశేషులు తేరా గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక జీవోల ద్వారా తీసుకువచ్చిన నిధులతోనే పూర్తయ్యాయని, వాటి విషయంలో బాలు నాయక్‌కు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

అదేవిధంగా రవీంద్ర కుమార్ వంశపారంపర్య ఆస్తులపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కుటుంబీకుల పేరిట ఉన్నాయని వారు ఆరోపిస్తున్న కార్లు, లోయపల్లి ప్రాంతంలోని భూములు, కార్పొరేట్ ఆసుపత్రి పెట్టుబడులపై అంగడిపేట చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ అందుబాటులో లేదని వారు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు అవుతున్నా పి.ఎ.పల్లి మండలానికి కొత్త నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ తీసుకురాలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అంగన్‌వాడీ, రేషన్ డీలర్‌షిప్‌ల కేటాయింపుల్లో అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలను కూడా వారు చేశారు.

సెప్టెంబర్ 8న రస్తారోకో

గ్రామీణ ప్రాంతాల్లో త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరాలో కోతలను నిరసిస్తూ సెప్టెంబర్ 8న భారీ రస్తారోకో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు ప్రకటించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు

ఈ విలేకరుల సమావేశంలో సర్పంచులు ఆడెపు నగేష్, రామాత్ కిషన్, రాయనబోయిన శ్రీను, కోన్‌రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, దూదిపాల రాజేందర్‌రెడ్డి, దీపావత్ నరేందర్, తోటకూరి పరమేష్ యాదవ్, అర్వపల్లి నరసింహ, ఎర్ర యాదగిరి, రమావత్ శీను, కసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కత్తుల రమేష్, సైదులు, లోకేష్ నాయక్, నారాయణదాసు ఎంకన్న, రామస్వామి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజాఉద్యమాలను తీవ్రతరం చేయాలి

### 6 వ వర్ధంతి సభలో సిపిఎం తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 6 (వార్తా వేదిక సూర్య )



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, సిపిఎం సీనియర్ నాయకులు బైరు మల్లయ్య స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆదివారం 6 వ వర్ధంతి నల్లగొండ లోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే ఆయనకు మనం అర్పించే ఘనమైన నివాళి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేయడంలో పోటీపడుతున్నాయని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. బైరు మల్లయ్య గారు చివరి వరకు తను నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి నిలకడగా పార్టీ కోసం పని చేశారని గుర్తు చేశారు. గీత కార్మికుల పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలను వెంటనే మంజూరు చేయాలన్నారు. గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రకటించిన ఎన్నికల హామీలను అమలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వారు గీత కార్మికుల సమస్యలపై కాకుండా వ్యవసాయ కార్మికులు, రైతాంగ సమస్యలపై అనేక పోరాటాలు చేసి ఫలితాలను సాధించారని చెప్పారు. నాటి నకిరేకల్ శాసనసభ్యులు నర్రా రాఘవరెడ్డి సహకారంతో పేదలకు భూముల పంచడంలో, ఇండ్ల స్థలాలను పంపిణీలో కీలకపాత్ర పోషించారు. గీసే వాడికే చెట్టు కావాలని అనేక పోరాటాలు సాధించి టిఎఫ్టిలను సొసైటీలుగా మార్చిన ఘనత వీరికే దక్కిందని అన్నారు. అబ్కారీ శాఖ వేధింపులకు వ్యతిరేకంగా గీత కార్మికులు సమీకరించి అనేక ఉద్యమాలు చేశారని చెప్పారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంజి మురళీధర్, పి. నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, కొండ వెంకన్న, నలుపరాజు సైదులు, మన్నెం బిక్షం, బొల్లు రవిందర్, కండె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ మహాసభలను జయప్రదం చేయండి

### ఎం. డేవిడ్ కుమార్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 6 (వార్తా వేదిక సూర్య )



రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అఖిల భారత రైతు--కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ అన్నారు. సెప్టెంబర్ 8, 9 తేదీలలో మంచిర్యాలలో జరగనున్న ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర 9 వ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ వద్ద ఎం. డేవిడ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డేవిడ్ కుమార్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలకమైనదైనా, రైతులు మరియు వ్యవసాయ కార్మికుల జీవితాల్లో మాత్రం సంక్షోభం కొనసాగుతోందన్నారు. వ్యవసాయ ఉత్పత్తికి అవసరమైన ఖర్చులు పెరుగుతున్న పరిస్థితుల్లో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, మార్కెటింగ్ సౌకర్యాలు, పంటల భద్రత వంటి అంశాలు కీలకంగా మారాయని తెలిపారు. వ్యవసాయ కార్మికుల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర ఉపాధి లేకపోవడం, ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, కూలి రేట్లపై అసమానతలు, సామాజిక--ఆర్థిక ఇబ్బందులు వారి జీవనాన్ని ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. రైతు సమస్య, వ్యవసాయ కార్మికుడి సమస్య పరస్పరం విడదీయరానివని, వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే రైతు--కూలీ వర్గాల ప్రయోజనాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు.

రైతు పంట పండిస్తే వ్యవసాయ కార్మికుడు శ్రమిస్తాడు.. ఈ రెండు వర్గాల శ్రమపైనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. అందువల్ల రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను కేవలం ఎన్నికల సమయంలో చర్చించే అంశాలుగా కాకుండా, నిరంతర ప్రజా ఉద్యమాల ద్వారా పరిష్కరించాల్సిన సమస్యలుగా చూడాలని డేవిడ్ కుమార్ అన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయానికి అవసరమైన వనరుల అందుబాటు, సాగునీరు, విద్యుత్, పంటల మార్కెటింగ్, భూమి సమస్యలు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి, తగిన కూలి, సామాజిక భద్రత వంటి సమస్యలపై గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రైతు--కూలీలను సంఘటితం చేసి పోరాటాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ నేపథ్యంలో మంచిర్యాలలో జరగనున్న ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని తెలిపారు. మహాసభల్లో రాష్ట్రంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సమీక్షించి, వాటిపై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, రైతు--కూలీలను పెద్ద ఎత్తున సంఘటితం చేయడం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలను నిర్మించడం వంటి అంశాలపై మహాసభలు దిశానిర్దేశం చేయనున్నాయని తెలిపారు. రైతు--కూలీ వర్గాలపై ప్రభావం చూపుతున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కుల కోసం పోరాటాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు ఏఐకేఎంఎస్ మహాసభలకు మద్దతుగా నిలిచి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు జ్వాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, ఉపాధ్యక్షులు గజ్జి రవి, కోశాధికారి పుట్ట సత్తయ్య, పీ ఓ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, పార్వతమ్మ, ఎల్లమ్మ, సుజాత, ప్రమీల, యశోద, తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి రాష్ట్ర మహాసభ కు తరలిన కార్మికులు

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 6 (వార్తా వేదిక సూర్య )



సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో కరీంనగర్ లో జరుగుతున్న ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలకు నల్లగొండ నుండి కార్మికులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నడుపుతుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా రాబోయే కాలంలో పోరాటాలను తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుగుణంగా మారుస్తూ నాలుగు లేబర్ కోడ్ లని తీసుకుని రావడం వల్ల దేశంలోని కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కార్మిక హక్కుల ప్రయోజనాలే ధ్యేయంగా ఏఐటియుసి పోరాడుతుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు రద్దయ్యే వరకు పోరాటాలు కొనసాగుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.కనీసవేతనాలు అమలు చేయకపోవటం వలన కార్మికులు శ్రమ దోపిడికి గురి అవుతున్నారనీ ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వ్యవస్తను రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని దేవేందర్ రెడ్డి కోరారు. 6,7,8 తేదీలలో కరీంనగర్ జరిగే రాష్ట్ర మహాసభ లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాల్ని రూపొందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే ఎస్ రెడ్డి, జిల్లా కోశాధికారి దొనకొండ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుండె రవి, జి నరేందర్, నాగార్జున, పి వెంకన్న, యాదయ్య రమేష్ యశ్వంత్ పిల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టి విగ్రహాల తయారీపై ఉచిత శిక్షణా శిబిరం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 6 (వార్తా వేదిక సూర్య )

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాల తయారీపై విద్యార్థులు, మహిళలకు ఉచిత శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. సత్య డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు, మహిళలకు మట్టి విగ్రహాల తయారీపై శిక్షణ అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.

పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాల తయారీని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు, మహిళలు ఇలాంటి శిక్షణను సద్వినియోగం చేసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా అరుణ్ జ్యోతి లోకండే విద్యార్థులు, మహిళలకు మట్టి విగ్రహాల తయారీ విధానంపై శిక్షణ ఇచ్చారు. మట్టి విగ్రహాల తయారీ, వాటికి ఆకృతులు ఇవ్వడం, రంగులు అద్దడం తదితర అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ కార్యక్రమంలో వేదాంతం, పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ అరవింద్ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు హరీ రామ్ కృష్ణ, సతీష్, అనీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..వారికి ఆర్థిక సహాయం ఇవ్వాలి

### ఆరు గ్యారెంటీలు 420 హామీలు వెంటనే అమలు చేయాలని

### మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

### నల్లగొండ లో 500 ఆటోలతో భారీ ర్యాలీ

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 6 (వార్తా వేదిక సూర్య )



కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై ఐదవ రోజు బీఆర్ఎస్ నల్గొండ ఇంచార్జ్ కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్జీ కాలేజీ నుండి ప్రారంభమైన ఆటో ర్యాలీ ఎన్టీఆర్ విగ్రహం, రామగిరి, పద్మావతి కాలనీ, బస్టాండ్, మన్యం చెలక మీదుగా సాగర్ క్రాస్ రోడ్, పాతబస్తీ, రాష్ట్రపతి రోడ్డు మీదుగా జిల్లా పార్టీ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో 500 పైగా, ఆటో కార్మికులు తమ ఆటో లతో పాల్గొన్నారు.

నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆటో పైన కూర్చుని ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కొందరు కార్పొరేటర్లు స్వయంగా తాము ఆటో నడుపుతూ ఆటో కార్మికులను ఉత్సాహపరిచారు. ర్యాలీ చూసి ఇండ్లలో నుండి బయటికి వచ్చి ప్రజలు చేతులు ఊపుతూ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కంచర్ల మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మోసపు మాటలతో సబ్బండ వర్గాల ప్రజల ఆశలను నీరుగార్చింది. ఆదివారం ఆటో కార్మికుల కొరకు ప్రత్యేకంగా ర్యాలీ నిర్వహించి ప్రభుత్వం దృష్టికి వారి సమస్యలను తీసుకపోతున్నామని. వారికి ఇస్తామన్న విధంగా వారి కి ఆర్థిక సహాయం ఇవ్వాలని వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఇకనైన కళ్ళు తెరిచి, ఆరు గ్యారెంటీలు 420 హామీలు వెంటనే అమలు చేయాలని, లేకుంటే వచ్చే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి వస్తుందని కంచర్ల అన్నారు.ఈ ర్యాలీలో ఏఎంసి మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బక్క పిచ్చయ్య, మైనం శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, కంచనపల్లి రవీందర్ రావు నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మారగోని గణేష్ బాణావత్ దీప్లా, గోపగోని స్వాతి రాజశేఖర్,దొడ్డి రమేష్ పెరిక యాదయ్య పేర్ల అశోక్ రత్నగిరి శ్రీనివాస్ కుందూరి ప్రవీణ్ రెడ్డి మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న, రావుల శ్రీనివాసరెడ్డి, పల్లె రంజిత్ కంకణాల వెంకట్రెడ్డి గంజి రాజేందర్, మిర్యాల యాదగిరి, పెరిక కరణ్ జయరాజ్, దండంపెల్లి సత్తయ్య, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 110
సోమవారం 07 సెప్టెంబర్ 2026

# కనీస వేతన సలహా బోర్డు నుంచి సిఐటియు ను మినహాయించడం దుర్మార్గం..

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య**

**మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల వైఖరికి నిదర్శనం**

**పట్టణ కన్వీనర్ అవుట రవీందర్**



నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 6 (వార్తా వేదిక సూర్య )

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు మరో నిదర్శనం కేంద్ర కనీస వేతన సలహా బోర్డు పునర్వ్యవస్థీకరణలో ప్రధాన కేంద్ర కార్మిక సంఘాలైన సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి లకు ప్రాతినిధ్యం నిరాకరించడాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ లు తీవ్రంగా ఖండించారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, వారు డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నల్లజెండాలతో నెహ్రూగంజ్ హమాలి కార్యాలయం దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాలు, జీవన ప్రమాణాలు, ఉపాధి పరిస్థితులకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశంపై నిర్ణయాలు తీసుకునే కనీస వేతన సలహా బోర్డులో సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి వంటి దేశంలోని ప్రధాన కేంద్ర కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం పూర్తిగా అప్రజాస్వామికం, కక్షపూరితమైన చర్య అని వారు విమర్శించారు. 2026 జూలై 21న కేంద్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించిన కేంద్ర కనీస వేతన సలహా బోర్డు, వాస్తవానికి కార్మికుల ప్రయోజనాలను కాపాడాల్సిన త్రైపాక్షిక వేదికగా ఉండాలి. అయితే ప్రధాన కార్మిక సంఘాలను పక్కన పెట్టి, తనకు అనుకూలమైన వారితో బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా కార్మికుల వేతనాలను అణచివేయడానికి, యజమానులకు అనుకూలమైన విధానాలను చట్టబద్ధం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వారు ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" పేరుతో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ, కార్మికులకు మాత్రం "ఈజ్ ఆఫ్ ఎక్స్‌ప్లాయిటేషన్" పరిస్థితులను మోదీ ప్రభుత్వం సృష్టిస్తోంది. కార్మిక కోడ్‌ల పేరుతో కార్మికుల హక్కులను హరించిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు కనీస వేతనాల నిర్ణయ ప్రక్రియలో కూడా కార్మిక సంఘాల గొంతును నొక్కివేయడానికి ప్రయత్నిస్తోందని అన్నారు. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు, ఇంధన ధరలు, విద్యుత్ చార్జీలు, వైద్యం, విద్య, ఇల్లు, రవాణా ఖర్చులు నిరంతరం పెరుగుతున్నప్పటికీ, కార్మికుల నిజమైన ఆదాయాలు మాత్రం పడిపోతున్నాయి. మరోవైపు కార్పొరేట్ సంస్థలకు భారీ రాయితీలు, పన్ను మినహాయింపులు, ప్రజా ఆస్తుల అప్పగింతలు కొనసాగుతున్నాయి. కార్మికుల కనీస వేతనాల నిర్ణయంలో ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌లో ఏకాభిప్రాయంతో వచ్చిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి. కార్మిక కుటుంబం గౌరవప్రదంగా జీవించేందుకు అవసరమైన వేతనం లభించేలా కనీస వేతనాలను శాస్త్రీయంగా నిర్ణయించాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించాలి.కానీ మోదీ ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చించి పరిష్కారం కనుగొనే బదులు, కార్మిక సంఘాల ప్రాతినిధ్యాన్ని తొలగించి ఏకపక్ష నిర్ణయాలకు మార్గం సుగమం చేస్తోంది. సిఐటియు ను కనీస వేతన సలహా బోర్డు నుంచి తప్పించడం ద్వారా దేశంలోని కోట్లాది కార్మికుల సమస్యలను, వారి హక్కుల కోసం జరుగుతున్న పోరాటాన్ని అణచివేయలేరని వారు అన్నారు. కార్మికుల హక్కుల కోసం సిఐటియు పోరాటం బోర్డుల్లోని ప్రాతినిధ్యంతో ప్రారంభమైందీ కాదు, ప్రాతినిధ్యం లేకపోవడంతో ఆగేదీ కాదు. కర్మాగారాల్లో, నిర్మాణ రంగంలో, రవాణా రంగంలో, అసంఘటిత రంగంలో, స్కీమ్ వర్కర్లలో, గిగ్--ప్లాట్‌ఫామ్ కార్మికుల్లో, ప్రభుత్వ--ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కోట్లాది కార్మికులతో కలిసి సిఐటియు నిరంతరం పోరాడుతుందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ కక్షపూరిత వైఖరిని తెలంగాణలోని కార్మికవర్గం, అన్ని కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, అసంఘటిత రంగ కార్మికులు ఐక్యంగా ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, హమాలీ యూనియన్ నాయకులు ఆవురేశు మారయ్య, కాడింగ్ రవి, బోడ బక్కయ్య, అశోక్, నరసింహ ,కృష్ణయ్య, శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్



## వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి : సిపిఎం జిల్లా కార్యదర్శి

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 06 ( వార్త వేదిక ) :

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం యొక్క చరిత్రలో వాస్తవాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు

ఈ సందర్భంగా ఎర్రజెండాలు ఎగిరిన రోజులవి సామాన్యులు సమరయోధులుగా ఎదిగిన కాలం అది తెలంగాణ గడ్డ తెగింపును నలు దిక్కుల చాటిన దినాలు అవి అదేనాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని ప్రపంచ చరిత్రలో అదొక మహోత్తర పోరాటం అని ఆయన అన్నారు. 1946 నుండి 1951 వరకు ఐదు సంవత్సరాల పాటు సాగిన ఆ సమరం మొదట భూస్వాములు దొరలు జాగిర్దారులు నైజాంతో జరిగిన పోరాటం తర్వాత యూనియన్ సైన్యాలతో కొనసాగింది అప్పటి హైదరాబాద్ రాజ్యంలోని తెలంగాణ రైతాంగం తిరుగుబాటు చేశారు కుల మత ప్రాంత భాష కతీతంగా జరిగిన పోరాటంలో భాగస్వాములు అయ్యారు ఐలమ్మ వర్ధంతి నుంచి హైదరాబాద్ రాజ్యం భారత్ లో విలీనం అయినా సెప్టెంబర్ 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కానీ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సంబంధం లేని నాయకులు పార్టీలు మతతత్వవాదులు హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రకు వక్ర భాష్యం చెబుతున్నారని ఆయన అన్నారు. అది హిందూ ముస్లింల పోరాటం కాదని కులమత ప్రాంతాల అతీతంగా జరిగిన సాగిన రైతాంగ పోరాటం ప్రజలందరి భాగస్వామ్యంతో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని ఆయన అన్నారు. ఇప్పటికైనా చరిత్రకు సంబంధం లేని వాళ్ళు సాయిధరైతంగా పోరాటానికి సంబంధం లేని వారు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. కానీ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులని ఆయన సందర్భంగా 12 నుంచి 17 వరకు జరిగే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాలను జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య గుంపల్లి అశోక్ తారా సింగ్ మండల కార్యదర్శులు మధు శాఖ కార్యదర్శులు నాగరాజుగౌడ్ సురేష్ తిరుపతయ్య చంద్రశేఖర్ సత్యనారాయణ శివరాం బాలరాజు కురుమయ్య వెంకటేష్ జయమ్మ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం

**దేవరపాగ ప్రభాకర్ మాదిగ**

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 06 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లాలోనిదేవరపాగ ప్రభాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం నుంచి ఒక కార్యకర్తగా పనిచేస్తూ,ఉద్యోగం వచ్చిన తర్వాత నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఐదు పర్యాయాలు యంఇఎఫ్ జిల్లా అధ్యక్షునిగా సమర్ధవంతంగా కొనసాగుతూ జాతి ప్రయోజనాల కోసం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బాధ్యతగా పనిచేశారు. ఆ కృషిని గుర్తించి జాతీయ నాయకత్వం ఈ బాధ్యతలు అప్పగించింది. ఈ నియామకం పట్ల నాగర్ కర్నూల్ జిల్లా యంఇఎఫ్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ప్రభాకర్ నాగర్ కర్నూల్ లో యంఇఎఫ్ ని బలపరిచడంలో, కొత్తగా ఉద్యోగాలు పొందిన జాతి బిడ్డలను గౌరవించడంలో చేసిన సేవలను వారు కొనియాడారు. దేవరపాగ ప్రభాకర్ మాదిగ

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది నాకు పదవి కాదు, నాపై బాధ్యత మరింత పెరిగింది. నాపై అపారమైన నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన మందకృష్ణ మాదిగ యంఇఎఫ్ జాతీయ నాయకత్వానికి శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మరింత ఉత్సాహంతో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మాదిగ ఉద్యోగుల సమస్యలు, సర్వీస్ సమస్యలు, ప్రమోషన్లు, రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చి, ఖాళీ పోస్టుల భర్తీ కోసం, మాదిగల ఆత్మగౌరవ పోరాటం కోసం నిరంతరం పనిచేస్తాను. నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెడతానని ఇచ్చిన ఏ టాస్క్ అయినా ప్రాణం పెట్టి చేస్తాను. జాతి కోసం చివరి శ్వాస వరకు పనిచేస్తాను" అని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 06 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గన్యాగుల గ్రామంలో బిజినపల్లి వెంకటయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి పరమార్శించిన సర్పంచ్ కందూరి కృష్ణయ్య ,మాధవ రెడ్డి, సునీల్ రెడ్డి ,కురువ రాజు,వార్డు మెంబర్ కురువ రాముడు ,బక్క నిరంజన్ గారు మాజీ సర్పంచ్ శివుడు, బక్క పర్వతాలు, పరామర్శించడం జరిగింది.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన.. పల్లెలకు నిరాశే!

**గ్రామాల అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**మౌలిక సదుపాయాల కల్పనలో పూర్తిగా విఫలం**

**గతంలో శంకుస్థాపనలు చేసిన పనులే కనిపిస్తున్నాయి.. కొత్తగా అభివృద్ధి శూన్యం**

**అదే పనులకు మళ్లీ శంకుస్థాపనలు తప్ప.. క్షేత్రస్థాయిలో పనులు ఎక్కడ?**

**గ్రామపంచాయతీలకు వెంటనే నిధులు మంజూరు చేయాలి**

**చింతకుంట్ల గ్రామ సర్పంచ్ కావటి వెంకటేష్ యాదవ్**

**బీఆర్ఎస్ మండల యువజన నాయకులు పంది హరికృష్ణ**



దేవరకొండ సెప్టెంబర్ 6 (వార్త వేదిక సూర్య )

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వెయ్యి రోజుల పాలనలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ చేపట్టిన 'పోరుబాట' కార్యక్రమంలో భాగంగా కొండమల్లెపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకుంట్ల గ్రామ సర్పంచ్ కావటి వెంకటేష్ యాదవ్, బీఆర్ఎస్ మండల యువజన నాయకులు పంది హరికృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధిపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు.

రమావత్ రవీంద్రకుమార్ హయాంలో శంకుస్థాపనలు చేసిన పనులే.

దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ గారు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో శంకుస్థాపనలు చేసిన అభివృద్ధి పనులు తప్పితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చింతకుంట్ల గ్రామంలో చెప్పుకోదగ్గ కొత్త అభివృద్ధి కనిపించడం లేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.

గతంలో ప్రారంభించిన పనులకే మళ్లీ శంకుస్థాపనలు చేయడం తప్ప, వాటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. "శంకుస్థాపనలు మారుతున్నాయి.. పేర్లు మారుతున్నాయి.. కానీ గ్రామంలో అభివృద్ధి మాత్రం కనిపించడం లేదు" అని విమర్శించారు.

ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కోసం గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించాల్సి ఉండగా, నిధుల కొరత కారణంగా అనేక పనులు ముందుకు సాగడం లేదని పేర్కొన్నారు.

కేసీఆర్ హయాంలో పల్లె ప్రగతికి పెద్దపీట

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు. గ్రామపంచాయతీలకు నిధులు అందిస్తూ పల్లె ప్రగతి వంటి కార్యక్రమాల ద్వారా పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, హరితహారం, గ్రామీణ అభివృద్ధి పనులకు పెద్దపీట వేశారని తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయించి పల్లెలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే దిశగా గత ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం గ్రామాల సమస్యలను పట్టించుకోకుండా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.

చింతకుంట్ల గ్రామ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

చింతకుంట్ల గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీకి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు

గ్రామపంచాయతీలకు నిధులు అందకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శంకుస్థాపనలతో ప్రచారం కాకుండా, పనులు పూర్తి చేసి ప్రజలకు ఫలితాలు అందించాలని డిమాండ్ చేశారు.

గ్రామగ్రామాన కొనసాగనున్న 'పోరుబాట'

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఎదురైన సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఎప్పటికీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని, ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించే వరకు పోరుబాట కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పంది వెంకులు, ఆగయ్య, వెంకటయ్య, ఊషయ్య, రాములు, యాదయ్య, కొండల్, శివ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలు కాదు.. పనులు పూర్తి చేయాలి!"

నిధులు విడుదల చేయాలి.. పల్లెలను అభివృద్ధి చేయాలి!లి"

ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కు ఆత్మీయ సన్మానం



## నిరుపేదల కోసమే జీవితం అంకితం

## బాల్య మిత్రుల అభినందనలు

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 6 ( వార్త వేదిక సూర్య ) :

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం బాలాజీ గార్డెన్ లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 1987-1988 బ్యాచ్ విద్యార్థులు సమాజ సేవలకు లభించిన డాక్టరేట్ పై అభినందనలు తెలిపారు మార్షల్ ఆర్ట్స్ తై క్వాండో లో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన లయన్ డాక్టర్ తెప్ప శ్రీనివాసు ను పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో,బాల్య మిత్రులు ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సుబ్బయ్య పాలెం గ్రామంలో మరో ఆణిముత్యం తెప్ప శ్రీనివాస్ గ్రామానికి గర్వకారణం అన్నారు. చిన్ననాటి నుంచి మార్టియల్ ఆర్ట్స్ పట్ల ఆసక్తితో సాధన కొనసాగిస్తూ, అనేక సంవత్సరాలుగా విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందిస్తూ, తన ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటుకున్నందుకు మిత్రులు అభినందనలు తెలిపారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం తమ పూర్వ విద్యార్థి, బాల్య మిత్రుడిగా తమకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తూ పేదలు, వృద్ధులు,వికలాంగులు, విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. కరోనా సమయంలో సేవ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ద్వారా మానవతా దృక్పథాన్ని చాటుకుంటు అనేక ప్రాంతాల్లో నిరుపేదల కు భోజన సదుపాయాలను కల్పిస్తూ,వృద్ధులకు వస్త్రాలు ఇతర సహాకారాలు అందించి వారి పట్ల తనకు ఉన్న గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు. లయన్ డాక్టర్ తెప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేదల కోసమే తన జీవితం అంకితం అన్నారు. తన బాల్య మిత్రులు, పూర్వ విద్యార్థులు తన విజయాలను గుర్తించి ఆత్మీయంగా సన్మానించడం తన జీవితంలో మరచిపోలేని అనుభూతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్, సుల్తాన్, కాశన్న ,బాలరాజ్ ,శ్రీనివాస్ , వినోద్ గౌడ్ ,శ్రీనివాసరెడ్డి ,నాగన్ గౌడ్ ,పద్మారావు, కురుమయ్య చంద్రకళ పద్మ శోభ సుధామణి లక్ష్మీ భాగ్య జమీరా బేగం, పాలెం గ్రామ ప్రజలు, పెద్దలు, స్టార్ నేతాజీ యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోనిక్స్ రంగంలో తెలంగాణను కీలక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

**'తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్'కు వ్యూహాత్మక ప్రణాళికపై మంత్రి శ్రీధర్‌బాబు, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ చర్చ**

హైదరాబాద్, సెప్టెంబర్ 6:( వార్తా వేదిక సూర్య )

సిలికాన్ ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో తెలంగాణను దేశంలోనే కీలక కేంద్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ దిశగా 'తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్'కు దశలవారీ వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంపై నీతి ఆయోగ్ సభ్యుడు డా. వీకే సారస్వత్‌తో చర్చించారు.

ఆదివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబుతో డా. వీకే సారస్వత్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో సిలికాన్ ఫోటోనిక్స్ రంగానికి ఉన్న అవకాశాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ భవిష్యత్ ప్రణాళికలు, భారత సెమీకండక్టర్ మిషన్--2.0తో తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్‌ను అనుసంధానించే అవకాశాలను సమీక్షించారు.

**పరిశోధన నుంచి తయారీ వరకు సమగ్ర వ్యవస్థ**

రాష్ట్రంలో పరిశోధన నుంచి వాణిజ్య స్థాయి తయారీ వరకు సమగ్ర సిలికాన్ ఫోటోనిక్స్ వ్యవస్థను అభివృద్ధి చేయడంపై సమావేశంలో అభిప్రాయాలు పంచుకున్నారు. రూపకల్పన, పరిశోధన, తయారీ, ప్యాకేజింగ్, పరీక్షలు, సరఫరా వ్యవస్థలను అనుసంధానించేలా కార్యాచరణ రూపొందించాల్సిన అవసరంపై చర్చించారు.

పరిశోధన ఫలితాలను వాణిజ్యపరమైన సాంకేతిక పరిష్కారాలు, ఉత్పత్తులుగా మార్చేలా పరిశ్రమలు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. అధునాతన ఫోటోనిక్ ప్యాకేజింగ్, కలిపి అమర్చే కాంతి సాంకేతికత వంటి తదుపరి తరం సాంకేతిక రంగాల్లో తెలంగాణను కీలక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు తెలిపారు.

**క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంలో సహకారానికి ఆహ్వానం**

త్వరలో ఏర్పాటు చేయనున్న క్వాంటం కంప్యూటింగ్ అత్యుత్తమ పరిశోధనా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని డా. వీకే సారస్వత్‌ను మంత్రి ఆహ్వానించారు. ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్ రంగాలపై ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న సలహా మండలికి నాయకత్వం వహించాలని కూడా కోరారు.

ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని డా. వీకే సారస్వత్ తెలిపారు. పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

సమావేశంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఏఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో వైభవంగా బోనాల పండుగ

- ఏ మహిళలు ముత్యాలమ్మ అమ్మవారికి ఉదయం నుండే తమ మొక్కులు తీర్చుకున్నారు
- ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహంతో ప్రత్యేక వాహనంపై అంగరంగ వైభవంగా ఊరేగింపు





**చౌటుప్పల్ సెప్టెంబర్ 6 వార్తా వేదిక సూర్య** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఈశాన్య ముత్యాలమ్మ తల్లి వారి బోనాలు ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఉదయం నుంచి అమ్మవారికి భక్తులు భక్తులు తీర్చుకునేందుకు వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం కట్న కానుకలు సమర్పించారు. ఈ బోనాల మహోత్సవంలో ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ముత్యాలమ్మ అమ్మవారిని ప్రత్యేక వాహనంపై అలంకరించి బోనాలతో మార్కండేయ దేవాలయం నుండి బొడ్రాయి వరకు బోనాలతో వెళ్లి చౌటుప్పల్లో చిన్న కొండూరు హైస్కూల్ వరకు ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం వరకు బోనాలతో వెళ్లి డాన్సులతో అంగరంగ వైభవంగా బోనాలు తీశారు. ప్రజలు బోనాలను తిలకించేందుకు రోడ్డుకు ఇరువైపులా ఉండి తిలకించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల భూపాల్ రెడ్డి ఎరుకల నరేష్ గౌడ్ సుర్వి బాలరాజు గౌడ్, మారుపాకల నరేష్ గౌడ్, నరేష్ గౌడ్, మారుపాకల రాజు గౌడ్ పోలోజు శ్రీనివాసచారి, చింతకింది శేఖర్ గౌడ్, పోలోజు మారయ్య చారి, మారుపాకల సైదులు గౌడ్, మారుపాకల రాములు గౌడ్, మహిళలు పాల్గొన్నారు.





# యాదాద్రి భువనగిరి



## మానవ హక్కుల పరిరక్షణ సంస్థ 9వ వార్షికోత్సవం



**చౌటుప్పల్ సెప్టెంబర్ 6 వార్తా వేదిక సూర్య :** మానవ హక్కుల పరిరక్షణ సంస్థ 9వ వార్షికోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ వడ్డేపల్లి నరసింహ, చౌటుప్పల్ డివిజన్ చైర్మన్ వడ్డేపల్లి శ్రీనివాస్, చౌటుప్పల్ డివిజన్ నాయకులు గడ్డం జలంధర్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైష్ణవి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరు

- ఏఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్

**వలిగొండ: సెప్టెంబర్ 6: ( వార్తా వేదిక సూర్య ):** వలిగొండ మండల కేంద్రంలోని దుప్పల్లి గ్రామంలో ఆదివారం ఏఐవైఎఫ్ ప్రచారజాత ను ఏఐవైఎఫ్ మాజీ నాయకులు కామ్రేడ్ బాలగోని సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూబీహార్‌లో విద్యార్థులు, నిరుద్యోగుల నిరసన సందర్భంగా ఆరేళ్ల బాలుడు మీడియా ముందు తనకు అర్థమైన రీతిలో విద్య, ఉద్యోగాలు, భవిష్యత్తుపై ప్రశ్నించిన ఘటనను ప్రస్తావిస్తూ, ఒక చిన్నారి ప్రశ్నను కూడా ప్రభుత్వ యంత్రాంగం సహించలేని పరిస్థితి ప్రజాస్వామ్యానికి ఆందోళనకర సంకేతమన్నారు. ప్రశ్నించడం నేరం కాదని, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు అని స్పష్టం చేశారు. “అరెస్ట్ చేయలేదు, భద్రత కోసం తరలించాం” అనే వివరణతో ప్రజల్లో తలెత్తిన సందేహాలు తొలగిపోవని, యువత ప్రశ్నలకు పోలీసు బలంతో కాకుండా పాలనలో జవాబుదారీతనంతో సమాధానం చెప్పాలని అని అన్నారు. దేశంలో లక్షలాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ప్రభుత్వ శాఖల్లో భారీ సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని వాగ్దానం చేశారు, ఈ 12 సంవత్సరాల కాలంలో 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి కానీ కనీసం 20 లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా యువతను మోసం ప్రధానిగా మిగిలారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, పకృతి సంపద ప్రజలకు దక్కాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్’ ను రూపొందించి అమలు చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తుందని అన్నారు. అలాగే సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని, యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు కట్ల యాదగిరి, నరిగె యాదయ్య, అంబటి అంజయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొగుళ్ళ శేఖర్ రెడ్డి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసిమాచారి, సుద్దాల సాయికుమార్, మండల సమితి సభ్యులు కన్నబోయిన పృధ్విరాజ్, మెట్టు లక్ష్మీనారాయణ, మునుగోటి చంద్రం, ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ బాలగోని మత్స్యగిరి, కావేటి సుధాకర్ , నోముల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ నిరసన



**మోటకొండూరు/వార్త వేదిక సూర్య :-** గ్రామల్లో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద నిరసన చేపట్టారు. పారిశుద్ధ్యం లోపించిందని, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధిదీపాల సమస్యలు వేధిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్‌లో మరుగుదొడ్లు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదయ్య, నాయకులు జంగారెడ్డి, వెంకటేష్, మహేష్, లక్ష్మీనారాయణ, మధు, జాంగీర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూటర్ల సమస్యల పరిష్కారానికి సమిష్టి పోరాటం

- తెలంగాణ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సమావేశం



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 6, వార్త వేదిక సూర్య :** తెలంగాణ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ (ఙజూణూా) ఆధ్వర్యంలో భువనగిరి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సమావేశం ఆదివారం యాదాద్రి శ్రీ వాసవి ˆహచీూ నిత్యాన్నదాన ట్రస్టు, సురేంద్రపురిలో నిర్వహించారు. టి. వెంకటనారాయ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భువనగిరి పట్టణ ఙజూణూా అధ్యక్షులు చింత రవీంద్రతో పాటు ఙజూణూా రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ శర్మ, తమిళనాడు జూణూా రాష్ట్ర అధ్యక్షులు గణేష్ రామన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వం నుంచి ఎదురవుతున్న సమస్యలు, కార్పొరేట్ సంస్థలతో వ్యాపార నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, డిస్ట్రిబ్యూటర్ల హక్కులు, వ్యాపార పరిరక్షణ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో భువనగిరి ఙజూణూా సీనియర్ అడ్వైజర్లు పొద్దటూరి నాగేందర్, ఘటాని శ్యామ్, మాధంశెట్టి చంద్రశేఖర్, వై. శేఖర్, సయ్యద్ అబ్దుల్ సుల్తాన్, దేవరకొండ శ్రీను, రవిచంద్ర, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, డిస్ట్రిబ్యూటర్లు హాజరయ్యారు.

# కొండా సురేఖపై వేటు బీసీలపై దాడే

- పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు ఆగ్రహం



**ఆత్మకూరు (ఎం), సెప్టెంబర్ 06, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు (ఎం) మండలంపద్మశాలి వర్గానికి చెందిన నాయకురాలు, మాజీ మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రముఖ పారిశ్రామికవేత్త, పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు స్పష్టం చేశారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పద్మశాలి ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను చులకనగా చూస్తోందని ఆయన మండిపడ్డారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులకు ఆయన విజ్ఞప్తి చేస్తూ.. “అగ్రవర్ణ నాయకుల మాయమాటలు నమ్మి వారికి భజన చేయడం మానాలి. గుడ్డిగా నమ్మితే మిమ్మల్ని వాడుకుని వాళ్ళు అధికారంలో ఉంటారు, మీరు మాత్రం వారి కింద బానిసలుగా మిగిలిపోతారు” అని పేర్కొన్నారు. మా ఇంటి ఆడబిడ్డ కొండా సురేఖను ఏ కారణంతో బర్తరఫ్ చేశారో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. రెడ్డి సామాజికవర్గ నాయకులు ప్రెస్ మీట్లు పెట్టి ఏది మాట్లాడినా తప్పుగా చూడని ప్రభుత్వం, మన జాతి ఆడబిడ్డ మాట్లాడితే మాత్రం కక్ష సాధింపు చర్యలకు దిగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది ఎలాంటి ‘ప్రజా పాలన’ అని ఆయన నిలదీశారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ నిరంతర పోరాటం

- కరీంనగర్‌లో జరుగుతున్న రాష్ట్ర 4వ మహాసభల
- బహిరంగ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి భారీగా తరలింపు



**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 6 ,వార్త వేదిక సూర్య :** కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. కరీంనగర్‌లో ఈ నెల 6, 7, 8 తేదీల్లో నిర్వహిస్తున్న ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు, యూనియన్ నాయకులు తరలివెళ్లారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో కార్మికులు కరీంనగర్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టి, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలను మరింత బలోపేతం చేయడమే రాష్ట్ర మహాసభల ప్రధాన లక్ష్యమన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని, హమాలీ, ఆటో, అసంఘటిత రంగ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై భవిష్యత్‌లో చేపట్టాల్సిన పోరాటాలకు కార్యాచరణ రూపొందించడంలో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు కీలకంగా నిలుస్తాయని ఎండీ ఇమ్రాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గనబోయిన వెంకటేష్, బీరకాయల మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి ముంతాజ్ బేగం, కోశాధికారి సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, కసరబోయిన సత్తయ్య, బాగుల వసంత, కొండమడుగు బాలయ్య, శ్రీను, బచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిట్టా బాలకృష్ణారెడ్డి ఆశయాల సాధనే నిజమైన నివాళి

- రెండో వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.. అన్నదానం



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 6 ,వార్త వేదిక సూర్య**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జిట్టా బాలకృష్ణారెడ్డి చేసిన పోరాటం, ప్రజా సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు కొనియాడారు. ఆయన రెండో వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం భువనగిరి రైతు బజార్ వద్ద ఉన్న జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి వనితతో పాటు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్ తదితరులు పాల్గొని జిట్టా బాలకృష్ణారెడ్డి సేవలను స్మరించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జిట్టా బాలకృష్ణారెడ్డి తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఉద్యమ సమయంలో యువతను చైతన్యపరిచి, తెలంగాణ సాధన లక్ష్యంగా వారిని ఏకతాటిపైకి తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజలతో మమేకమై పనిచేసిన జిట్టా బాలకృష్ణారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే అసలైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలను భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏవి. కిరణ్ కుమార్, పార్టీ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జేడల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి ఎమ్మార్పీఎస్ నాయకుల సన్మానం



**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-** మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై బి.కుమారస్వామిని శనివారం ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బొట్ల శంకర్ మాదిగ, వంగపల్లి అప్పలయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి చిరంజీవి మాదిగ, మండల కన్వీనర్ పరమేష్ మాదిగ, నాయకులు మధు, రాజు, నాగులు స్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడికి పరామర్శ



**ఆలేరు/వార్త వేధిక సూర్య :-** ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మొరిగాడ వెంకటేష్ గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. వెంకటేష్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భిక్షమయ్య గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి, పలువురు బీఆర్ఎస్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ లో చేరికలు



**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :-** ఆత్మకూర్ ఏం మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన పలువురు రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ సమక్షంలో పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సిద్ధిరాములు, జహంగీర్, దుర్గప్రసాద్, రాము, శ్యామ్, సాయికిరణ్‌లకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కాన్షీరాం జీవిత చరిత్ర పుస్తకాలను వారికి అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, అక్టోబర్ 9న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని శేఖర్ పిలుపునిచ్చారు.

